సతీష్, రామారావ్, శ్రీను ముగ్గురూ బ్యాచిలర్స్. వేర్వేరు ఆఫీసుల్లో చేస్తున్నా, ఒకే రూమ్‌లో వుంటున్నారు. ప్రతీ శనివారం వాడు సెకండ్ షోకి వెళ్ళడం, మరునటిరోజు ఉదయం పది గంటల దాకా ప్రక్కల మీద దొర్లడం అలవాటు.

అలాగే ఆ రోజు కూడా అప్సరా హోటల్‌లో నాన్—వెజ్ లాగించి, పాన్ బిగించి సినిమాహాల్‌కి దారితీసింది మిత్రత్రయం. అసలే యువక రక్తం. తొందరగా వేడెక్కిపోవడం (అసలు చల్లారితేగా, తిరిగి వేడెక్కడానికి) సహజం. అందులో ఆడగాలి తగిలితే మరీనూ.

రోడ్డు మీద కనబడిన వారి నందరిని టీజ్ చేసుకుంటూ, (వీలైతే ఒకరిద్దరికి డ్యాష్ యిచ్చి) అవతలి వారు కోపంగా చూస్తే వారిలో, వారు బిగ్గరగా నవ్వుకుంటూ వెళ్తాండగా—

సతీష్ టక్కున ఆగాడు.

ఎదురుగా ప్యాంట్, షర్ట్ వేసుకొని ఒక అమ్మాయి వస్తూంది స్టయిల్‌గా. ఆమె వెంట ఎవరూ లేరు.

ఆమె నడకకి మెళ్ళోని చైన్ అటు, యిటు కదులుతోంది. ఆమె వక్షసంపద కూడా ఆ నడకకి వంతపాడుతున్నట్టుగా, మనోహరంగా కదులుతూ, ఎదుటివారిని మంత్రముగ్ధుల్ని చేస్తూంది.

ఆమెను దగ్గరదాకా రానిచ్చి సతీష్ "37–28–39" అన్నాడు జాగ్రత్తగా చూసి.

సతీష్ ఇటువంటి లెక్కలు కట్టడంలో ఎక్స్‌పర్ట్ దానికి మిగిలిన వారు యిద్దరూ ఒప్పుకుంటారు. వారికి అనుభవంలేదు కాబట్టి.

వెళ్ళుతున్న అమ్మాయి ఆగింది. ఆగి, భుజాల మీదుగా వెనక్కి తిరిగి, నవ్వుతూ, అంది "యు సీ మిష్టర్!"

ఆమె ఆగడంతోటే మిత్ర త్రయానికి గుండెలు బేజారెత్తిపోయాయి. గబ, గబ ముందుకి పోబోయారు. కాని ఆమె పిలవడంతో ఆగిపోయి, వెనక్కి తిరిగారు.

ఆమె, సతీష్ వంక చూసి అంది. "యూ ఆర్ మిస్టేకన్! అయామ్ జస్ట్ 36–24–38... యునో."

షాక్!

హీరోషిమా మీద వేసిన బాంబు సరిగ్గా వాళ్ళమీద పడ్డట్టు ఫీలయ్యారు.

"చూట్టానికి టైలర్‌లా వున్నావు. కొలతలు తప్పుచెపితే ఎలా? జాగ్రత్తగా చూడాలి. చూసి... చెప్పాలి" అని చెప్పి ముందుకి సాగిపోయింది. ఎప్పటిలా స్టయిల్‌గా నడుచుకుంటూ.

షాక్ మీద షాక్!

ఎవరన్నా తిట్టుకోవడం సహజం. కాని యిలా ఎదురు తిరిగి జవాబు చెప్పడం.... పాపం యిదే



# జో 36-24-38 కథ

ఫస్ట్ టైం వారికి.

ఈ మాటలకి స్పృహతప్పి, కోమాలోకి పోబోతు న్న సతీష్‌ని బలవంతంగా వాస్తవంలోకి తెచ్చారిద్దరూ. మరుక్షణం సతీష్‌కి బ్రయిన్ వాష్ చేసి, 'పేకిట్ ఈజీ' అని చెప్పి తిరిగి సినిమాకి బయలుదేరారు.

◎ ◎ ◎ ◎ ◎ ◎

సినిమా వచ్చి చాలా రోజులైనా జనం మాత్రం ఎక్కువగానే వున్నారు.ఎలాగైతేనేం, టికెట్స్.తీసుకొని లోపలికి వెళ్ళారు.

సినిమా ఇంకా మొదలు పెట్టలేదు. మ్యాన్‌రీల్ వేస్తున్నారు. ఆ చీకటి, వెలుగుల వెలుతురులోనే వారి, వారి కొలీగ్స్ వచ్చినట్లు గమనించారు. సీట్ నెంబర్స్‌లో ఉండటం వల్ల మిత్రత్రయం ఓ మూల కూర్చోవలసి వచ్చింది.

అందరూ కూర్చోగా సతీష్ ప్రక్కసీటు ఖాళీగా వుంది. అందులోకి ఎవరన్నా అమ్మాయి వస్తే బావుండునని అనుకుంటుండగా, సినిమా మొదల య్యింది.

అలా అమ్మాయి వచ్చి, కూర్చోవడం అనేది అసంభవమని వారికి తెలుసు. కారణం అది లాస్ట్ రోలో కార్నర్ సీట్ కాబట్టి.

సినిమా మొదలయిన ఐదు నిమిషాలకి, ఒక ఆకారం బాయ్ లైట్ వేసి, చూపించిన దారిలో వచ్చి సతీష్ ప్రక్కసీట్లో కూర్చొని, సతీష్ వంక చూసింది.

అదే సమయానికి సతీష్ కూడా చూసాడు.

ఆ మసక వెలుతురులోనే ఆ ఆకారాన్ని గుర్తించి ఆశ్చర్యపోయాడు.

"మీ... మీ... మీరు..." తడబడుతూ, మాట లు రానట్టుగా ప్రశ్నించాడు సతీష్.

"అవును నేనే! 36–24–38" అదే చిరున వ్వుతో చెప్పింది ఆమె. సతీష్‌కి అంతా కలలా వుంది.

"ఎంత సేపయ్యింది పిక్చర్ స్టార్ట్ అయ్యి..." సతీష్ మాట్లాడకపోతే, తనే అడిగింది.

"జస్ట్... యిప్పుడే..." తిరిగి తడబడ్డాడు సతీష్.

ఈలోగా, మిగిలిన యిద్దరూ సతీష్ ప్రక్కన ఉన్నది— ఇందాక షాక్ తినిపించిన అమ్మాయి అని గుర్తుపట్టారు. సతీష్ 'లక్'కి అసూయ పడ్డారు.

కారణం!!

అలా ఒంటరిగా వచ్చిన అమ్మాయితో సినిమా చూడటం అదో అందమైన థ్రిల్. పిక్చర్ చూస్తూ, మాటలు కలపడం... చేతులు కలపడం... యింకా... యింకా...

ఇటువంటి థ్రిల్ ఆ మిత్రత్రయానికి అప్పుడ ప్పుడు కలిగాయి. కాని అవన్నీ థియేటర్ లోపలి వరకే పరిమితం చేసేస్తారు.

ప్రస్తుతానికి వస్తే—

ఎప్పుడైతే తన ప్రక్కన 36–24–38 కూ ర్చుందో అప్పటి నుండి తనలో బుసలుకొడ్తున్న కోరికను అదిమిపెట్టుకోవడానికి సతీష్ చాలా కష్టప డాల్సి వచ్చింది.

ఒక ప్రక్క అతనిలోని టెన్షన్! దానికి తోడు మిగిలిన వారిద్దరి షంటింగ్.

ఆమె వద్ద నుంచి వస్తున్న ఖరీదైన సెంట్ సువాసనలు సతీష్‌కి మతిస్థిమితం తప్పేట్టు చేస్తున్నా యి.

కుదురుగా కుర్చీలో కూర్చోలేక అటు, ఇటు కదలాడసాగాడు. అది చూసి ఆమె "వాట్ మన్! ఆర్ యూ ఆల్‌రైట్?" అంటూ ఎంతో చనువు గా సతీష్ భుజంపై చెయ్యివేసి అడిగింది.

నదికి గండి పడ్డట్టయ్యింది. కాని, ఏం చెయ్యలే కపోయాడు. కారణం!

భయం... ఆమె ఏమన్న సీన్ క్రియేట్ చేస్తుందే మోనని అనుమానం. అందరిలోను అవమానం అవుతానేమోనని సందిగ్ధం.

ఆమె తన చేతిని యింకా భుజంపై నుండి తీయలేదు.

ఆమె లోంచి, తన శరీరంలోకి ఏదో తెలియని విద్యుత్ ప్రవహిస్తున్న అనుభూతికి లోనయ్యాడు సతీష్. అతనిలో ఏదో తెలియని సంచలనం మొదల య్యింది. ఒంట్లో రక్తం వడివడిగా పరిగెత్తింది. అతనిలోని కోరిక, అనుమాన భయాందోళనలను డామినేట్ చెయ్యడంతో చివరకు ధైర్యం చేసాడు. మెల్లగా భుజంపై వున్న ఆమె చేతిని, తన చేతుల్లోకి తీసుకుంటూ, ఓరగా ఆమెవైపు చూసాడు.

ఆమె నవ్వుతోంది సతీష్ వంక చూస్తూ. ఆ నవ్వులోని 'ఎంకరేజ్‌మెంట్'ని గమనించాడు. అంతే! ఇక ఆగలేక పోయాడు.

తన చేతుల్లోని ఆమె చెయ్యిని తన పెదాలకు ఆనించాడు. తిరిగి అదే వేగంతో ఆమె ముఖాన్ని తనవైపుకు తిప్పుకోబోయాడు భుజం పైన చెయ్యి వేసి.

ఇటువంటిది ముందే ఊహించి ఆమె తన రెండో చెయ్యిని అడ్డం పెట్టింది. 'వాట్ నో!' అంటూ.

అది లాస్ట్ రో కాబట్టి అక్కడ జరుగుతున్న తతంగాన్ని ఎవరూ గమనించలేదు. అందులోనూ సినిమా మంచి పట్టులో జరుగుతుండడం వల్ల చుట్టు ప్రక్కల వారెవ్వరూ చూడలేదు. ఒక్క రామారావు, శ్రీనులు తప్ప. తమకి దక్కని ఆనందం సతీష్‌కి దొరికిందన్న అసూయతో.

భుజంపైనున్న చేతిని మెల్లగా ముప్పయి ఆరు పైకి పోనిచ్చాడు సతీష్. అక్కడ కొద్దిసేపు తన చేతిని ఆపాడు. ఆమె ఎద పొంగులను అదుము బోతుంటె ఆమె "ప్చ్... ఇప్పుడు వద్దన్నానా?" అంటూ గొణిగింది.

దాంతో మొదటికే మోసం వస్తుంది అనుకున్నా డు సతీష్. తరువాత సూర్యకిరణాల వేడికి కరిగి మంచు, హిమాలయ శిఖర ఊర్ధ్వ స్థానం నుండి అధోస్థానానికి జారినట్టుగా... మధ్యలో ఎదురైన ఎత్తులూ, పల్లాలను దాటుకొని ఇరవై నాలుగు దగ్గర ఆగింది.

"కొలతలు సరిపోతున్నాయా?" సతీష్ చెవిని సతారంగా మునిపంట కొరికి అడిగింది.

దానికి సమాధానంగా సతీష్ మరీ రెచ్చిపో సాగాడు.

ఇంతలో ఆమె— ఆ మసక వెలుతురులోనే టైమ్ చూసుకొని మెల్లగా చెప్పింది. "నాకు టైమ్ అయింది. ఓ థౌజెండ్ కొట్టించు గురూ!"

మెల్లగా చెప్పినా, స్పష్టంగా వినబడటంతో "వాట్" ప్రక్కలో బాంబు పడ్డట్టుగా

ఎమ్. సత్యనారాయణ

అన్నాడు.

సతీష్ కంటిచూపు తప్ప నోటి మాట లేకుండా ఉండిపోయాడు. తిరిగి ఆమె చెప్ప సాగింది.

"అవును. అసలు నారేటు రోజుకి వేలల్లో ఉంటుంది. ఏదో మవ్వు వంటిపైన బట్టలనే

కొండనాలికకి మందేస్తే ఉన్న నాలిక ఊడిన పరిస్థితి ఏర్పడడంతో సతీష్ "నా దగ్గర అంత డబ్బు లేదు. కొంచెమే ఉంది" అన్నాడు.

వెంటనే 36–24–38 కొంచెం స్వరం హెచ్చి కరుగ్గా "ఇదేమన్నా కూరగాయల బేరమను కున్నావా? రేటు ఫిక్సెడ్" అంది.

ఈసారి ఎదురు వరుసలో కూర్చున్న యిద్దరి తలలు వెనక్కి తిరగడంతో, మారు మాట్లాడ కుండా ముచ్చటగా మూడు రోజుల క్రితం కొన్న గోల్డ్ చెయిన్ సమర్పించుకున్నాడు.

చెయిన్ తీసుకొని, మెళ్ళో వేసుకొని హుందాగా వెళ్ళిపోతున్న 36–24–38ని ఏమనలేక లోలో పలే బేర్‌మన్నాడు సతీష్.

ముట్టుకోవడం వల్ల కన్ఫెషన్ యిచ్చాను. నా కవతల అపాయింట్‌మెంట్ ఉంది. తొందరగా యిస్తే వెళతాను. లేకపోతే..."

ఆగింది క్షణ కాలం. ఆ కాలంలోనే.

"....పోతే" రెట్టించాడు కొద్దిగా టెన్షన్ ఫీలవుతూ. అప్పటికే ఆమె మీద నుండి చేతులు తీసేసాడు.

చప్పుడు కాకుండా నవ్వుతూ అంది "లేకపోతే నా! నాతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నావని గట్టిగా అల్లరి చేసి చూపిస్తాను.

నాకు తెలుసున్న ఎస్.ఐ కూడా హాల్లోనే వున్నాడు. ఎటెంప్ట్ టూ రేప్ కింద కేసు పెడతాను. కాదు పెట్టిస్తాను. దానితో నీకు శ్రీకృష్ణ జన్మస్థానం తప్పదు. ఆలోచించుకొని మంచి నిర్ణయానికి రా."

సతీష్‌కి జరగబోయేది సినిమా రీళ్ళలో కనబడింది.


బయట అందరూ తనని చూసి నవ్వడం, కోర్టు...గొడవలు...జైలుశిక్ష... సంఘంలో పరువు ప్రతిష్టలు. ఉద్యోగం...

రామారావు, శ్రీమలతో జరిగింది చెప్పాడు. వాళ్ళకు లోపల సంతోషంగా వున్నా, పైకి మాత్రం "అనవసరంగా గొడవ ఎందుకు.

అయినా అటువం టి వెధవని చేసే ముందు అన్నీ ఆలోచించాలి. ఏం చేస్తాం? యిచ్చెయ్యి" అన్నారు.

అంత డబ్బు మా వద్ద లేదన్నారు– 'నీ కష్టం మన్నేపడు' అనే అర్థం వచ్చేలా.

# డా: రాజశేఖర్ తమ్ముడు నటిస్తున్నాడు



సంచలనటుడు డా. రాజశేఖర్ సోదరుడు సెల్వ తొలిచిత్రం 'అదావున్ కోయిల్' చిత్రం తరువాత పెద్ద దర్శకుల చిత్రాలు మరికొన్నిటిలో నటిస్తున్నాడు. మణివణ్ణన్, మరో బాల చిత్రాల్లో నటిస్తున్నారు. సెల్వ తన సోదరుడు డా. రాజశేఖర్‌తో కలిసి ఆయన చిత్రాలు కొన్నిటిలో స్క్రిప్ట్ వర్క్‌లో పాల్గొన్నాడు.

కొన్నిపాటలు కూడా రాశాడు. సెల్వ ఛాయాగ్రహణ దర్శకత్వపు శాఖలో అడయార్ ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణ పొందాడు. అయితే తనకు నటనపట్ల అభిరుచి వుందని తెలుసుకున్నాడు.

## స్వయం ఉపాధి పథకాలు

స్వయం ఉపాధి పథకాలు, రచయిత ఏ. జయప్రకాశ్, పేజీలు: 200, వెల రు. 200 00, ప్రతులకు: ఏ. జయప్రకాశ్, ప్రెసిడెంట్, ఆల్ ఇండియా సెల్ఫ్‌ఎంప్లాయ్డ్ అసోసియేషన్, రామన్నపేట, నల్గొండ జిల్లా, పిన్: 508 113.

అవకాశం ఇస్తే ఎన్నో అద్భుతాలు చేయగలరు మన నిరుద్యోగులు. అయితే ఉన్న అవకాశాలను వారి దృష్టికి తీసుకెళ్లటం ఎలా? ఈ సమస్యకు చక్కని పరిష్కారం "స్వయం ఉపాధి పథకాలు" పుస్తకం! ఏ కొంచెం మొత్తం అయినా పెట్టుబడి పెట్టగలిగిన వారి దగ్గర నుంచి, అసలు ఏ కొంచెమైనా పెట్టుబడి పెట్టలేని వారి వరకూ స్వయం ఉపాధి సమకూర్చుకోవచ్చునని నిరూపిస్తుంది పుస్తకం.

'స్వయం ఉపాధి' అంటే ఏ బ్యాంక్‌లో, ఏ.పి.ఎస్.ఎఫ్.సి.యో డబ్బు రుణంగా మంజూరు చేస్తుందని చాలా మంది అనుకొంటారు. ఇంకా చాలా రకాలుగా స్వయం ఉపాధి సమకూర్చుకోవచ్చని నిరుద్యో గులకు 'అభయం' ఇస్తుంది పుస్తకం. పరిశ్రమను ఎంచుకోవటం దగ్గర్నుంచి, ఏ పరిశ్రమకు ప్రాజెక్టు రిపోర్టు ఎలా తయారు చేయాలి, మార్కెటింగ్ సర్వే అంటే ఏమిటి? ఏ పరిశ్రమకు ఎంత పెట్టుబడి ఉంటే సరిపోతుంది, ఇప్పటికే ఏదైనా పరిశ్రమ నెలకొల్పి ఉంటే దానిని ఎలా విస్తరింపజేసుకోవచ్చు, ఏ పరిశ్రమ లేదా ఉపాధి కోసం ఎవరిని సంప్రదించాలి. ఇలాంటి అన్ని సందేహాలకు సమాధానం చెబుతుంది శ్రీ ఏ. జయప్రకాశ్ రూపొందించిన 'స్వయం ఉపాధి పథకాలు' పుస్తకం.

స్వయంగా ఓ పరిశ్రమను స్థాపించి, ఆల్ ఇండియా సెల్ఫ్ ఎంప్లాయ్డ్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ సెల్ఫ్ ఎంటర్‌ప్రెన్యూర్స్ అసోసియేషన్ అధ్యక్షుడుగా ఉం టూ పరిశ్రమల స్థాపనలోని సాధకబాధకాలు తెలిసి ఉండటం వల్ల, పరిశ్రమ స్థాపనలో ఎదురయ్యే అవాంతరాలను అవగాహన చేసుకోవటం వల్ల శ్రీ జయప్రకాశ్ ఈ పుస్తకాన్ని సమగ్రంగా తీర్చి దిద్దగలిగారు. సొంత వ్యక్తిత్వం కాపాడుకోవాలన్న ఆకాంక్షగల ప్రతి నిరుద్యోగీ ఈ పుస్తకాన్ని దగ్గర ఉంచుకోవటం అత్యంత ఆవశ్యకం. ఈ పుస్తకం చదివిన ఉద్యోగులు సైతం ఉద్యోగాలు వదలుకొని సొంత పరిశ్రమ స్థాపించాలని ఉబలాటపడినా ఆశ్చర్యపోనక్కర్లే దు.

— కొంపెల్ల స్వాతి

## ఇప్పుడర్థమైంది

శ్యామల గాభరాగా పోలీస్ స్టేషన్ కొచ్చి "ఇన్‌స్పెక్టర్ గారు! మా ఆయన మీద నాకేదో అనుమానంగా వుందండి. రాత్రి పూట ఇంటికి త్వరగా రారు" అని సందేహాన్ని వెలిబుచ్చింది.

"మీ ఆయన ఏం చేస్తారు?"

"స్టేట్ బ్యాంక్‌లో మేనేజర్ అండి" చెప్పింది శ్యామల.

"చూడండి మీ సమస్య నా సమస్య ఒకటే. మా ఆవిడ కూడా ఆ బ్యాంకులోనే పనిజేస్తుంది. రాత్రులు ఇంటికి ఎందుకింత లేటుగా వస్తుందో నా కిప్పుడర్థమయింది"

— భీశెట్టి శ్రీనివాసరావు.